క్లుప్తంగా

తాగునీటి సమస్య పరిష్కారం



బోరు వేయిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లిలోని హమాలీ క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆదేశాలతో సర్పంచ్ శాంతాబాయి ఆదివారం బోరు వేయించారు. తమ కాలనీలో తాగునీటి సమస్య ఉందని గడప గడపకూ మన ప్రభుత్వంలో పలువురు ఎమ్మెల్యే సిద్దారెడ్డికి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే.. సత్వరం పంచాయతీకి రూ.3 లక్షల నిధులు మంజూరు చేయించారు. సర్పంచ్ బోరు వేయించడంతో సుమారు 3 ఇంచుల నీరు పడ్డాయి. కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠ నాయక్, ఎంపీటీసీ పుల్లయ్య పాల్గొన్నారు.

నల్లమాడ సీఐగా రాజేంద్రనాథ్ యాదవ్

నల్లమాడ: నల్లమాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జి.రాజేంద్రనాథ్ యాదవ్‌ను ఉన్నతాధికారులు నియమించారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ నిరంజన్‌రెడ్డి బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఈయన్ను వీఆర్‌కు పంపారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో రిపోర్టు చేసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చారు.

పరామర్శ



గోవిందురెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: మండల పరిధిలోని కమ్మగుట్టపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గోవిందురెడ్డి (60) అనారోగ్యంతో శనివారం రాత్రి బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందాడు. మృతదేహాన్ని ఆదివారం కమ్మగుట్టపల్లికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గోవిందురెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మండల బీసీ నేత బాలకృష్ణ నాయుడు, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, నాయకులు తిరుమల నాయుడు, వెంకటరామిరెడ్డి, టీచర్లు రెడ్డప్ప, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం



గుండె పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

ధర్మవరం అర్బన్: ఉచిత గుండె వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని వైఎస్సార్‌సీపీ నాయకుడు చాంద్‌బాషా తెలిపారు. పట్టణంలోని కొత్తపేటలో ఆదివారం మసీద్ ఏ కుబ్రా ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 105 మందికి ఉచితంగా ఈసీజీ, ఎకో తదితర పరీక్షలు చేశారు. పేదల కోసం ఉచితంగా గుండె పరీక్షలు నిర్వహించడం హర్షణీయమని మసీద్ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు హిదయ్‌తుల్లా, ఇనాయతులాల, అబ్దుల్, జబీ, అమీర్, జాకీర్, హుసేన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లతో పేదలకు ఊరట



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

ధర్మవరం అర్బన్: ఉచిత కంటి ఆపరేషన్లతో పేదలకు ఊరట లభిస్తోందని రోటరీక్లబ్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని కోట మున్సిపల్ పాఠశాలలో ఆదివారం రోటరీక్లబ్, దాతల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో 260 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆపరేషన్లకు 186 మందిని ఎంపిక చేశారు. కంటి ఆపరేషన్లను కూడా బెంగళూరుకు తీసుకెళ్లి చేయించనున్నామని రోటరీక్లబ్ సభ్యులు తెలిపారు. అనంతరం వైద్య శిబిరం దాతలను శాలువాలతో రోటరీక్లబ్ సభ్యులు సత్కరించారు. ఈ వైద్య శిబిరంలో రోటరీక్లబ్ కోశాధికారి జయసింహ, క్యాంపు చైర్మన్ సోలిగాళ్ల వెంకటేశులు, సభ్యులు నరేంద్రరెడ్డి, శివయ్య, బండారు చలం, కొండయ్య, సుదర్శన్‌గుప్త వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

థ్యాంక్యూ సీఎం జగన్ సర్

- కదిరిలో కాంట్రాక్టు హెల్త్ ఉద్యోగుల సంబరాలు
- సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎమ్మెల్యే సిద్దారెడ్డితో కలిసి ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలు చేస్తున్న కాంట్రాక్టు హెల్త్ ఉద్యోగులు

కదిరి: కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో పాటు ఉద్యోగులకు జీపీఎస్ ద్వారా పింఛన్ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డితో కలిసి మెడికల్‌అండ్‌హెల్త్ ఎంప్లాయిస్ వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ.. వైఎస్ కుటుంబం మాట తప్పదు.. మడమ తిప్పదు అన్నారు. గతంలో తమకు ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేశారని తెలిపారు. జీవితాంతం జగన్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని చెప్పారు. సీఎం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా 10,117 కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. దేశానికే సీఎం జగన్ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సీపీఎస్‌కు ఏమాత్రం తగ్గకుండా జీపీఎస్‌ను ప్రవేశపెట్టి ఉద్యోగులందరి జీవితాల్లో వెలుగులు నింపారని తెలియజేశారు.

మాట తప్పని నేత సీఎం జగన్

ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను సీఎం జగన్ దాదాపుగా నెరవేర్చారని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి అన్నారు. మహానేత వైఎస్సార్ ఉద్యోగాలిస్తే.. వారిని రెగ్యులర్ చేసిన ఘనత ఆయన తనయుడు వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనే ఆలోచన చంద్రబాబుకు రాకపోవడం బాధాకరమన్నారు. బాబు నిరంతరం ఉద్యోగులకు వ్యతిరేకంగా పని చేశారని తెలిపారు. కానీ వైఎస్ కుటుంబం మాత్రం ఉద్యోగుల పక్షపాతిగా వ్యవహరించిందని గుర్తు చేశారు. జీపీఎస్ విధానంతో ఉద్యోగులకు తిరిగి పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి సీఎం జగన్ తన మాట నిలబెట్టుకున్నారని తెలియజేశారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నాయకులకు కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నల్లచెరువు: తలమర్లవాండ్లపల్లి పంచాయతీ పరిధిలోని సంజీవపల్లి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. సంజీవపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి, ఎంపీపీ రమణారెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి, వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీలో చేరిన పలువురు మాట్లాడుతూ.. టీడీపీ విజయానికి దశాబ్దాలుగా కృషి చేసినా గుర్తింపు రాలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పార్టీలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వెల్లడించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో శంకర్‌నాయుడు, లోకేష్ నాయుడు, కేశవ నాయుడు, ఇంద్రసేన నాయుడు, రామస్వామి నాయుడు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సింగల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి, నాయకులు వెంకట రమణ, మంజునాథ నాయుడు, సూర్యశేఖర్‌రెడ్డి, చిన్నపల్లి హరి, మణి, ఈశ్వరయ్య, ఆంజనేయులు, శ్రీరాయులు, మల్లికార్జున నాయుడు, కిష్టప్ప, ప్రభాకర్‌రెడ్డి, చెన్నకృష్ణ, అమర్నాథ్ రెడ్డి రెడ్డెప్ప, సానే హరినాథరెడ్డి, సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి, వలంటీర్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్య

- తల్లిదండ్రులు పిల్లల్ని తప్పకుండా పాఠశాలలకు పంపాలి
- నాడు–నేడు ద్వారా పాఠశాలల్లో అభివృద్ధి పనులకు రూ.20 వేల కోట్ల ఖర్చు
- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ధర్మవరం: చదువుకు పేదరికం అడ్డుకారాదన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నాయన్నారు. తల్లిదండ్రులు పేదరికం, ఇతర కారణాలతో తమ పిల్లల్ని బడులకు పంపకుండా ఉండొద్దని సూచించారు. ఇటీవల తాను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తిరుగుతున్నప్పుడు చాలా మంది తల్లిదండ్రులు చిన్న పిల్లల్ని పనులకు పంపడం, బాలికలను చదువు మాన్పించడం వంటివి చూసినట్లు తెలిపారు. ఇలాంటివి నియోజకవర్గంలో జరగకుండా నిర్బంధ విద్యను అమలు చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది, మహిళా కానిస్టేబుల్ ద్వారా పిల్లల్ని బడులకు పంపకుండా పనులకు పంపే వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తామన్నారు. పిల్లల్ని బడులకు పంపేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ పిల్లల్ని విధిగా పాఠశాలలకు పంపాలన్నారు.

ఏటా అమ్మ ఒడి సాయం..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు రూ.20 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు కార్పొరేట్ తరహాలో ఫర్నీచర్, ఇతర సౌకర్యాలను కల్పించడం జరుగుతోందన్నారు. పేద కుటుంబాల పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించేందుకు వీలుగా అమ్మ ఒడి పథకం ద్వారా ఏటా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. బైజూస్ సంస్థ ద్వారా 8వ తరగతి చదివే విద్యార్థులకు 7 లక్షలకు పైగా ట్యాబ్‌లు పంపిణీ చేసి సాంకేతిక విద్యను సులభతరం చేశామన్నారు.

విద్యా సంవత్సరంలో ఆరంభంలో పిల్లలకు ఉచితంగా యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, షూ, సాక్స్ ఇవ్వడం జరుగుతోందన్నారు. విద్యారంగంలో సంస్కరణలు తెచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రభుత్వ కృషి ఫలితంగా ఇటీవల విడుదలైన టెన్త్, ఇంటర్ పరీక్ష ఫలితాల్లో టాప్ టెన్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిలవడం జరిగిందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాసే టీడీపీతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

నేటి నుంచి బస్సు పాసుల మంజూరు

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపోలో ఉచిత, రాయితీ బస్సు పాసులను సోమవారం నుంచి మంజూరు చేస్తున్నట్లు డీఎం మైనుద్దీన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 6వ తరగతి చదువుతున్న 12 ఏళ్లలోపు పిల్లలు, 18 ఏళ్లలోపు వయస్సు ఉన్న బాలికలకు ఉచితంగా బస్సు పాస్‌లు అందజేస్తామన్నారు. ఈ పాసుతో 20 కిలోమీటర్ల వరకూ ఉచితంగా ప్రయాణం చేయవచ్చని పేర్కొన్నారు. తొలిసారి రాయితీ బస్సు పాసు తీసుకుంటున్నప్పుడు ఐడెంటిటీ కార్డుకు రూ.100 చెల్లించాలన్నారు. రాయితీ బస్సు పాసుకు రూ.50 వసూలు చేస్తారని పేర్కొన్నారు. అలాగే గతేడాది విద్యార్థుల వద్ద ఉన్న పాత బస్సు పాస్‌లను సేకరించి, డిపోకు ఫోన్ చేస్తే డిపో ఉద్యోగులు స్కూల్ వద్దకే వచ్చి కొత్త పాసులు ఇస్తారని పేర్కొన్నారు. ఇందులో ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9959225860, 7382859729 నంబర్లకు సంప్రదించాలన్నారు.

[illegible]	[illegible]	[illegible]	[illegible]
1	5	140	400
2	10	190	515
3	15	240	503
4	20	311	810
5	25	400	1185
6	30	435	1290
7	35	475	1410
8	40	561	1600
9	45	645	1970

రాయితీ బస్సు పాసు చార్జీల వివరాలు

పేదలకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం



కళాశాల దరఖాస్తులను అందజేస్తున్న ఆర్డీటీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ మోహన్ మురళి

బత్తలపల్లి: పేదలు నాణ్యమైన విద్యను అభ్యసించాలనే ఆశయంతో ఆర్డీటీ వేలాది మంది విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలల్లో ఉన్నత చదువులకు చేయూతనందిస్తోందని ఆర్డీటీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ మోహన్ మురళి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్డీటీ ఆడిటోరియంలో ఆర్డీటీ సెట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషనల్ డైరెక్టర్ మాట్లాడుతూ.. ఉచిత విద్యకు ఎంపికైన విద్యార్థులకు ఇంటర్ రెండు సంవత్సరాలు, బీటెక్ నాలుగు సంవత్సరాలు మొత్తం ఆరు సంవత్సరాలకు అయ్యే ఖర్చును ఆర్డీటీ భరిస్తుందన్నారు. అనంతపురం, కర్నూలు, విజయవాడ, తిరుపతి పట్టణాల్లో ఎంపిక చేసుకున్న కళాశాలల్లో విద్యను అభ్యసించవచ్చన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివాలనే ఆశయంతో ఆర్డీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం 2004లో ప్రారంభమైందన్నారు. ఇప్పటి వరకూ ఈ ప్రోగ్రాం ద్వారా వేలాది పేద కుటుంబాలు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ సంవత్సరం బత్తలపల్లి రీజియన్‌లో 461 మంది విద్యార్థులు ఆర్డీటీ సెట్ రాశారన్నారు. అందులో 68 మంది విద్యార్థులు ఉచిత విద్యకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీటీ బత్తలపల్లి రీజినల్ డైరెక్టర్ ప్రమీల, ఏటీఎల్స్ రుక్మాంగద, రఘురాం, సంజీవరెడ్డి, శ్రీనివాసులు, ఎస్టీఎల్స్ రామకృష్ణ, సురేంద్ర, రామాంజనేయులు, రాజేంద్ర, సీఓలు వెంకటేష్, సురేష్, చిత్రసేన పాల్గొన్నారు.

కియా ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురంలో కియా ఉద్యోగి లోకేష్ ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. లక్ష్మీచెన్నకేశవపురానికి చెందిన సత్యప్ప, ముత్యాలమ్మ దంపతుల కుమారుడు లోకేష్.. కియా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మ్యాంగో జ్యూస్‌లోకి పురుగుల మందు కలుపుకుని తాగాడు. అపస్మారకస్థితిలో ఉన్న కుమారుడిని గమనించిన తల్లిదండ్రులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. కాగా.. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

వైభవంగా దేవర ఎద్దు వేల్పు



దేవర ఎద్దుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు



వేల్పుకు హాజరైన ప్రజలు

గాండ్లపెంట: మండల పరిధిలోని గొడ్డువెలగల పంచాయతీ చెరువువాండ్లపల్లిలో ఆదివారం భైరవేశ్వర స్వామి దేవర ఎద్దు వేల్పును వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి పరిసర మండలాల నుంచి వచ్చిన దేవర ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేల్పుకు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దేవర ఎద్దు వేల్పుకు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి రూ.10 వేల సాయం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి పాల్గొని రూ.10 వేలు అందజేశారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి



ధర్మవరం అర్బన్: అందుకున్న సర్టిఫికెట్లను చూపుతున్న చిన్నారులు



ధర్మవరం: బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో అతిథులు



తనకల్లు: విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

- ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

గాండ్లపెంట: గ్రంథాలయాలు.. విజ్ఞానానికి నిలయాలని ఎంఈఓ కృష్టానాయక్ పేర్కొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పుస్తక పఠనంతో పాటు పేపర్ కటింగ్స్, పేపర్ పెయింటింగ్స్‌పై శిక్షణ అందించడం జరిగిందన్నారు. శిక్షణను భవిష్యత్తులో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి ఫరియాబాను, సీఆర్పీ మస్తాన్‌వలీ పాల్గొన్నారు.

తాడిమర్రి: గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందిస్తాయని సర్పంచ్ బండారు బాలమ్మ పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి డి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ముగింపు సమావేశం నిర్వహించారు. శిక్షణ శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్డీటీ పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, ఆదెప్ప పాల్గొన్నారు.

బత్తలపల్లి: చిన్నతనం నుంచే పుస్తక పఠనాన్ని అలవర్చుకుంటే విద్యలో రాణించగలరని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆదివారం బత్తలపల్లి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబర్చిన అక్షిత, బిందుప్రియ, పండు, తనివి, చిన్ని, భరత్‌కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాధరి ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ జె.లక్ష్మి, ఇంగ్లిష్ టీచర్ మంజుల, తెలుగు టీచర్ మాధవి, గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి పాల్గొన్నారు.

తనకల్లు: గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా బాలబాలికలకు చిత్రలేఖనం, వక్తృత్వ, కథలు, వ్యాసరచన, క్రీడాపోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ మస్తాన్‌వలి, రిటైర్డ్ గ్రంథాలయాధికారి ఇమామ్‌సాబ్ పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: పుస్తక పఠనంతోనే విజ్ఞానం పెంచుకోవచ్చని సర్పంచ్ అంజినమ్మ తెలిపారు. ఆదివారం స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: గ్రంథాలయాల్లో పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. పట్టణంలోని గ్రంథాలయంలో ఆదివారం వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. వేసవి శిక్షణ శిబిరంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి అంజలి సౌభాగ్యవతి, ఎల్ఐసీ ఏజెంట్ నాగరాజు, నారాయణస్వామి, మురళి, ముకుంద, గ్రంథాలయ సిబ్బంది సత్యనారాయణ, శివమ్మ, నాయక్, గంగాధర్ పాల్గొన్నారు.

పుట్టపర్తిటౌన్: ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవరుచుకోవాలని గ్రంథాలయ అధికారి ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగుతుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు శివశంకర్, వెంకటరత్నం మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యం వెలికితీయడానికి రాష్ట్ర ప్రభుత్వం మే 8 నుంచి జూన్ 11 వరకూ 35 రోజుల పాటు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించిందన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫక్రుద్దీన్, జయచంద్రనాయుడు, రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

ధర్మవరం అర్బన్: వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీలలిత నాట్య కళానికేతన్ డ్యాన్స్ మాస్టర్ బాబుబాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన నాట్య నీరాజనం ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందించారు. అనంతరం డ్యాన్స్ మాస్టర్ బాబుబాలాజి, కమలా బాలాజి, రామ లాలిత్యలను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లింగంనిర్మల, వైస్ చైర్మన్ పెనుజూరు నాగరాజు, కౌన్సిలర్ స్వర్ణలత, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్ తీర్థాల రమణ పాల్గొన్నారు.

కనగానపల్లి: స్థానిక గ్రంథాలయ కార్యాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ముగిసినట్లు గ్రంథాలయాధికారి గోవింద్ తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర దృశ్య కళల అకాడమీ డైరెక్టర్ ప్రభాకర్ హాజరయ్యారు. శిక్షణలో విద్యార్థులకు పుస్తక పఠనం, యోగా, విజ్ఞాన కార్యక్రమాలు, ఆటల పోటీల్లో శిక్షణ అందించినట్లు గ్రంథాలయ అధికారులు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో శిక్షణ ఆర్పీలు రామాంజనేయులు, నాగముని, గ్రామస్తులు అంకే రామ్మోహన్, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.



తాడిమర్రి: విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సర్పంచ్ బండారు బాలమ్మ



గాండ్లపెంట: విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంఈఓ కృష్టా నాయక్



కనగానపల్లి: బహుమతులు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది

చిన్ననాటి మిత్రుల ఆపన్నహస్తం



మిత్రుడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

కొత్తచెరువు: మండల కేంద్రానికి చెందిన ప్రవీణ్ కుటుంబానికి ఆయన చిన్ననాటి మిత్రులు రూ.లక్ష ఆర్థికసాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ప్రవీణ్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొత్తచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993–94 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు చలించిపోయారు. ప్రవీణ్ కుటుంబ పరిస్థితులను తెలుసుకుని మిత్రులంతా కలిసి పోగుచేసిన రూ.లక్ష ఆర్థికసాయాన్ని అందజేశారు. అనంతరం ప్రవీణ్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

స్టార్టర్ పెట్టె చోరీ

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని ముచ్చురామి గ్రామం వద్ద ఉన్న వ్యవసాయ తోటలో అమర్చిన విద్యుత్ స్టార్టర్ పెట్టెను ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతు పద్మనాభయ్య తెలిపాడు. ఇటీవల నూతనంగా కొనుగోలు చేసిన స్టార్టర్ పెట్టెను మోటరుకు అమర్చినట్లు పేర్కొన్నాడు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపాడు.

నేటి నుంచి మారెమ్మ విగ్రహ ప్రతిష్ఠ

బత్తలపల్లి: గంటాపురం ఎస్సీ కాలనీలోని మారెమ్మ ఆలయంలో సోమవారం నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కాలనీవాసులు తెలిపారు. సోమవారం గణపతి పూజ, యమున పూజ, కలశస్థాపన చేస్తారు.

కర్ణాటక మద్యం ప్యాకెట్ల స్వాధీనం

కదిరి టౌన్: పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన శ్రీనివాసులు ఆదివారం రాత్రి తన ఇంట్లో కర్ణాటక మద్యం అమ్ముతుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 71 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాసులును అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

55 మంది విద్యార్థుల హాజరు

కనగానపల్లి: స్థానిక మోడల్ స్కూల్లో 2023–24 విద్యా సంవత్సరం ఆరో తరగతి ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 57 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ రవికిరణ్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న 81 మంది విద్యార్థుల్లో 24 మంది గైర్హాజరయ్యారు.